# సిద్దిపేట సంగారెడ్డి మెదక్



బుధవారం 26 నవంబర్ 2025 | పేజీలు : 10




మిగతా 2లో

'గ్రామ పంచాయతీ' ఎన్నికల నిర్వహణకు సన్నద్ధం




మిగతా 2లో

# స్వయం సహాయక సంఘాల ఎదుగుదలకు ప్రభుత్వం అండ



మిగతా 2లో

## మహిళలు చైతన్యవంతులైతేనే సమాజంలో మార్పు సాధ్యం

- కాంగ్రెస్ సర్కారు మహిళల అభ్యున్నతికి అత్యంత ప్రాధాన్యతనిస్తుంది
- ఇందిరా గాంధీకి ఉమ్మడి మెదక్ ప్రాంతంతో విడదీయరాని అనుబంధం
- పేద ప్రజలకు భూములు పంచిన చరిత్ర ఇందిరమ్మది
- గత ప్రభుత్వం వడ్డీ లేని రుణాల ఆలోచనే చేయలేదు
- మహిళలకు ఆర్ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం
- మహిళలు క్రమశిక్షణతో ఆర్థికంగా ఎదిగే ఆలోచన చేయాలి
- ప్రభుత్వం అన్ని రకాలుగా మహిళల ఎదుగుదలకు సహకారం అందిస్తుంది
- అందోలులో వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమంలో మంత్రి దామోదర

# 'గ్రామ పంచాయతీ' ఎన్నికల నిర్వహణకు సన్నద్ధం

**మెదక్ (ప్రజాజ్యోతి) నవంబర్ 25 :**
పకడ్బందీగా ప్రశాంత వాతావరణం స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహించా లని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులు ఆదేశించా రు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ మెదక్ జిల్లా లో పకడ్బందీగా, ప్రశాంత వాతావరణం స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.

గ్రామ పంచాయతీ సర్పంచ్, వార్డు స్థానాలకు ఎన్నికలను సమర్ధవంతంగా నిర్వహించేలా అన్ని విధాలుగా సన్నద్ధం కావాలని కలెక్టర్ రాహుల్ రాజ్ సూచించారు. మంగళవారం స్థానిక కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుంచి డీ.ఎల్.పీ.ఓలు, ఎం.పీ.డీ.ఓలు, ఎం.పీ.ఓలతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఎన్నికల సన్నద్ధతపై సమీక్ష నిర్వహించారు.

పంచాయతీ ఎన్నికల నిర్వహణ కోసం అన్ని ఏర్పాట్లను పూర్తి చేసుకోవాలని సూచించారు. నియమ, నిబంధనలపై పూర్తి అవగాహనను ఏర్పర్చుకోవాలని, ఎలాంటి వివాదాలు, తప్పిదాలకు తావులేకుండా నిబంధలను తు.చ తప్పకుండా పాటిస్తూ ఎన్నికల విధులను జాగ్రత్తగా నిర్వర్తించాలని హితవు పలికారు. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో అధికారులు, సిబ్బంది క్రియాశీలక పాత్ర పోషించాల్సి ఉంటుందని, పరస్పరం సమన్వయంతో పని చేస్తూ ప్రశాంత వాతావరణంలో సాఫీగా ఎన్నికలు జరిగేలా కృషి చేయాలని హితవు పలికారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి పక్కాగా అమలయ్యేలా చూడాలన్నారు.అధికారులకు సెలవులు రద్దు చేస్తున్నట్లు తెలిపారు.ఏ దశలోనూ అలసత్వానికి తావు ఇవ్వకూడదని, ఎన్నికల ప్రక్రియ ముగిసేంత వరకు అనుక్షణం జాగరూకతతో వ్యవహరించాలని సూచించారు. నిఘా బృందాలను నియమించి, పకడ్బందీగా కోడ్ అమలు జరిగేలా పర్యవేక్షణ చేయాలని అన్నారు. ఎన్నికల నిర్వహణకు అవసరమైన సిబ్బందిని పూర్తి స్థాయిలో నియమిస్తూ, ఎన్నికల విధుల పట్ల పరిపూర్ణ అవగాహన కల్పించేలా శిక్షణ తరగతులను ఇప్పటికే నిర్వహించడం జరిగిందన్నారు. బ్యాలెట్ బాక్సులు, ఎన్నికల సామాగ్రిని జాగ్రత్తగా సరి చూసుకోవాలని అన్నారు. పోలింగ్ కేంద్రాలను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ, ఎక్కడైనా సదుపాయాలు లేకపోతే యుద్ధప్రాతిపదికన సౌకర్యాల కల్పనకు చర్యలు తీసుకోవాలని సూచించారు. తాగునీరు, టాయిలెట్స్, ఫర్నీచర్, విద్యుత్, లైటింగ్ వంటి వసతులు ఉండేలా చూసుకోవాలని అన్నారు. రాష్ట్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాలను అనుసరిస్తూ నామినేషన్లు స్వీకరించాల్సి ఉంటుందని తెలిపారు. నామినేషన్ల స్వీకరణ ప్రక్రియకు అనువుగా తగిన ఏర్పాట్లు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. నామినేషన్ల స్వీకరణ, స్క్రూటినీ, ఉపసంహరణ, పోలింగ్, కౌంటింగ్ తదితర అన్ని ప్రక్రియలను రాష్ట్ర ఎన్నికల కమిషన్ నియమ, నిబంధనలకు అనుగుణంగా పూర్తి పారదర్శకంగా నిర్వహించాలని అన్నారు. ఎన్నికల నిర్వహణతో ముడిపడిన అంశాలపై, నియమావళి ఉల్లంఘనలపై వచ్చే ఫిర్యాదులను గడువు లోపు పరిష్కరించాలని అన్నారు.

వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ నగేష్, జెడ్పీ సీ.ఈ.ఓ ఎల్లయ్య, జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య, నోడల్ అధికారులు, డీ.ఎల్.పీ.ఓలు పాల్గొన్నారు.

# మహిళలు చైతన్యవంతులైతేనే సమాజంలో మార్పు సాధ్యం

అందోలు, నవంబర్25, (ప్రజాజ్యోతి): కాంగ్రెస్ సర్కారు మహిళల అభ్యున్నతికి అత్యంత ప్రాధాన్యతను ఇస్తుందని మహిళలు ఆర్థిక చైతన్యవంతులైతేనే సమాజంలో మార్పు సిద్ధిస్తుందని మంత్రి దామోదర రాజనర్సింహ అందోలులో నిర్వహించిన వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమంలో అన్నారు. మంగళవారం అందోల్ నియోజకవర్గ పరిధిలోని తాడ్ దాన్ పల్లి ఎం.ఎస్ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమంలో మంత్రి దామోదర రాజనర్సింహ పాల్గొని ప్రసంగించారు. మహిళలను ఆర్థిక చైతన్యవంతులుగా చేసేందుకు ప్రభుత్వం అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తుందని, అన్ని రంగాలలో మహిళలకు అవసరమైన అవకాశాలు కల్పిస్తుందని అన్నారు.

సంగారెడ్డి జిల్లాకు సంబంధించి సుమారు 50 కోట్ల వడ్డీ లేని రుణాలు మంజూరు అయినవి. అందులో అందోల్ ప్రాంతానికి నాలుగు కోట్ల 50 లక్షల రుణాలు మంజూరైనవని తెలిపారు. మహిళా సంఘాల ఆధ్వర్యంలో వ్యాపారాలు నిర్వహించుకునేందుకు మహిళలు ముందుకు రావాలని కోరారు. జిల్లాలో పలుచోట్ల మహిళా సంఘాలు ముందుకు రావడంతో వారి ఆధ్వర్యంలో పెట్రోల్ బంక్, మహిళా శక్తి క్యాంటీన్లు ఏర్పాటు చేశామన్నారు. మహిళా సంఘాల ఆధ్వర్యంలో వ్యాపారాలు చేసుకునేందుకు ముందుకు వచ్చిన మండల, జిల్లా సమాఖ్య లకు ప్రభుత్వం అందుబాటులో ఉన్న భూములను కేటాయించేందుకు సిద్ధంగా ఉందన్నారు. కొత్త రేషన్ కార్డులు పంపిణీ, ఉచిత సన్న బియ్యం, గృహ జ్యోతి, గ్యాస్ సిలిండర్, ఇందిరమ్మ ఇల్లు, వడ్డీ లేని రుణాలు వంటి సంక్షేమ పథకాలను పేద ప్రజల అభ్యున్నతికి ప్రభుత్వం అందజేస్తుందన్నారు. సుదూర ప్రాంతాలకు వెళ్లి చదువుకోలేని మహిళలను చదువుకు దగ్గర చేసేందుకే ఆందోలు ప్రాంతాన్ని విద్యాలయాలకు నిలయంగా మార్చామన్నారు. మహిళలు బాగా చదువుకొని చైతన్యవంతులు కావాలి. సమాజంలో మార్పు తీసుకువచ్చే విధంగా రాజకీయ చైతన్యం కూడా కలిగి ఉండాలి. ఓటు అనే ఆయుధాన్ని అభివృద్ధిని కాంక్షించే విధంగా ఉపయోగించాలి. మహిళలు తాము వేసే ఓటు తమ బిడ్డలకు మంచి చదువు, గొప్ప భవిష్యత్తు, ఆర్థిక భరోసా, మెరుగైన వైద్యం కల్పించేందుకు నాంది కావాలన్నారు.

**పొదుపు క్రమశిక్షణ మహిళలకే సాధ్యం**

కుటుంబ పెద్దగా ఓ అమ్మగా తన బిడ్డల భవిష్యత్తు బాగుండాలని పరిమిత స్థాయిలో ఖర్చులు చేస్తూ భవిష్యత్తు కోసం కూడగట్టడంలో మహిళలను మించిన గొప్ప ఆర్థికవేత్తలు ఎవరు ఉండరని అది మహిళలకే సాధ్యపడుతుందన్నారు. కటిక పేదరికం అనుభవిస్తున్నా కుటుంబాన్ని ఎలా నెట్టుకు రావాలో మహిళలకు బాగా తెలుసు అన్నారు.

అమ్మగా అక్కగా చెల్లిగా తల్లిగా తాను అభివృద్ధి చెందాలి. తన బిడ్డలకు డబ్బులు మిగిల్చాలి. భవిష్యత్తు బాగుండాలి. అని ఆలోచించే తల్లులకు ఆర్థిక సహకారం అందిస్తే అద్భుతాలు సాధిస్తారని ఆ దిశగానే ప్రజా ప్రభుత్వం వడ్డీ లేని రుణాలను మహిళలకు అందజేస్తుందని, ఈ అవకాశాన్ని మహిళలు సద్వినియోగం చేసుకొని వ్యాపారాల్లో గొప్పగా రాణించాలని, సమాజంలో తలెత్తుకుని జీవించేలా ఆర్థికంగా ఎదగాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా సమాఖ్య అధికారులు, మండల సమాఖ్య అధికారులు, ఆందోలు నియోజకవర్గ పరిధిలోని వివిధ మండలాల స్వయం సహాయక సంఘాల నాయకులు, సభ్యులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# స్వయం సహాయక సంఘాల ఎదుగుదలకు ప్రభుత్వం అండగా రుణాల పంపిణీ

**సంగారెడ్డి, నవంబర్ 25, ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి** :-సంగారెడ్డి పట్టణంలోని పాత జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య, టి.జి.ఐ.ఐ.సి చైర్మన్ శ్రీమతి నిర్మల జగ్గారెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. సంగారెడ్డి నియోజకవర్గానికి చెందిన గ్రూపులకు రూ: 314.31 కోట్ల వడ్డీ లేని రుణాలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఇటీవల జరిగిన ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాలు పండగ వాతావరణంలో విజయవంతమయ్యాయని, మహిళల అభ్యున్నతి కోసం ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యతనిస్తోందని తెలిపారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలను ప్రణాళికాబద్ధంగా అమలు చేస్తోందని పేర్కొన్నారు. గ్రూపుల మహిళలు ఇందిరమ్మ చీరల పంపిణీలో కీలక పాత్ర పోషించారని తెలిపారు .గతంలో జిల్లాలో 150కి పైగా కొత్త ఎంటర్ప్రైజ్‌లు స్థాపించబడినట్లు తెలిపారు. సంగారెడ్డిలో పరిశ్రమలు, వ్యవసాయం, హార్టికల్చర్ రంగాల్లో ఉన్న అవకాశాలను సమిష్టి తత్వంతో వినియోగించుకోవాలని సూచించారు.ప్రభుత్వ పథకాలపై ప్రతి మహిళా సభ్యురాలికి అవగాహన అవసరమని, అర్హులు వాటిని సద్వినియోగం చేసుకుంటే కుటుంబ ఆర్థిక స్థితిగతులు మాత్రమే కాకుండా సామాజిక ప్రగతి కూడా సాధ్యమవుతుందన్నారు. మహిళల కోసం సోలార్ విద్యుత్ ప్లాంట్లు, పెట్రోల్ బంకులు, ఆర్టీసీ అద్దె బస్సులు, ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ, యూనిఫాం స్టిచింగ్ యూనిట్లు, ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లు వంటి అనేక కార్యక్రమాలను ప్రభుత్వం మంజూరు చేస్తోందని గుర్తుచేశారు.

**ఈ సందర్భంగా చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ.....** ప్రభుత్వం మహిళల సంక్షేమం, అభివృద్ధి కొరకు అనేక కార్యక్రమాలను అమలు చేస్తుందని తెలిపారు. మహిళల ఉన్నతి – తెలంగాణ ప్రగతి నినాదంతో వ్యాపార రంగంలో మహిళలను ప్రోత్సహిస్తూ వ్యాపారాల నిర్వహణకు అవసరమైన ఆర్థిక తోడ్పాటు అందిస్తుందని తెలిపారు. ఇందులో భాగంగా వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టిందని తెలిపారు. మహిళలు ఆర్థికంగా, ఆరోగ్యంగా ఉండాలని, ప్రభుత్వం మహిళల అభివృద్ధికి ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు.ప్రభుత్వం మహిళలను కోటీశ్వరులను చేయాలని ఉద్దేశంతో మహిళ ఆర్థిక ప్రగతిని ప్రోత్సహిస్తుందని తెలిపారు. ఇందులో భాగంగా మహిళల ఆర్థిక అభివృద్ధికి వడ్డీ లేని రుణాలను అందిస్తుందని తెలిపారు. మహిళలకు అధిక ప్రాధాన్యతనిస్తూ ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా కోళ్ళ పెంపకం, డైరీ ఫార్మ్, క్యాంటీన్ ఇతర వ్యాపార రంగాలలో మహిళలను ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిలో స్వయం సహాయక సంఘాలను భాగస్వామ్యం చేయడం జరిగిందని, మహిళా సాధికారత దిశగా ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు.మహిళలు వ్యాపారరంగంలో రాణించేలా ప్రభుత్వం ప్రత్యేక దృష్టిపెట్టిందని, వడ్డీ లేని రుణాలు అందించడం ద్వారా మహిళలను ఆర్థికంగా బలపర్చే దిశగా చర్యలు తీసుకుంటోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిడి డిఆర్డిఓ జ్యోతి, అదనపు డిఆర్డిఓ



# సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటాలి



**-టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి**

**-సీఎం రేవంత్ రెడ్డిని కలిపించి గ్రామాలకు నిధులు ఇప్పిస్తా**

**కొండాపూర్ ప్రజా జ్యోతి** స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటాలని మాజీ ఎమ్మెల్యే, టీపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం కొండాపూర్ మండల పరిధిలోని మల్కాపూర్ శివారులోని ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్లో జగ్గారెడ్డి ఆధ్వర్యంలో స్థానిక సర్పంచ్ ఎన్నికలను సంబంధించి నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జగ్గారెడ్డి మాట్లాడుతూ... రాబోయే స్థానిక ఎన్నికల్లో సంగారెడ్డి నియోజకవర్గంలోని 84 గ్రామ పంచాయతీలో కాంగ్రెస్ పార్టీ కైలాసం చేసుకోవాలన్నారు. కాంగ్రెస్ అధికారంలో లేనప్పుడు, కష్ట కాలంలో ఎవరైతే కాంగ్రెస్ కండువా కప్పుకుని తిరిగారో, డబ్బులు లేకున్నా వారినే సర్పంచ్ అభ్యర్థిగా నిలబెట్టండని గెలిపించుకుని రండని పిలుపునిచ్చారు. ప్రభుత్వం వచ్చిన తర్వాత పార్టీలోకి వచ్చిన వారిని సర్పంచ్ అభ్యర్థిగా ఎంపిక చేయకండని, ఎస్సీ, బిసీ, ఎస్టీ రిజర్వేషన్ లు ఉన్న గ్రామాల్లో డబ్బులు లేని నిజమైన కార్యకర్తలు ఉంటే వారినే ఎంపిక చేయండన్నారు. ఆ గ్రామంలో ఉన్న కార్యకర్తలు, నాయకులు ఆర్థికంగా వారికి సహకరించి గెలిపించండన్నారు. కొన్ని గ్రామాలలో ఇద్దరు కాంగ్రెస్ పార్టీల నుండి పోటీపడుతుంటే మొదటి ప్రాధాన్యత కాంగ్రెస్ పార్టీలో పనిచేసిన అభ్యర్థిని గుర్తించి బరిలోదించాలని సూచించారు. అతని గెలుపు కోసం కష్టపడాలన్నారు. పదండ్లలో బిఆర్ఎస్ ప్రభుత్వం చేసింది ఏమీ లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రెండు సంవత్సరాలు పూర్తి చేసుకుందన్నారు. మీరు కష్టపడి సర్పంచులు అయితే మీ గ్రామాల అభివృద్ధి కోసం సీఎం రేవంత్ రెడ్డితో మాట్లాడి ఈ గ్రామాల అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేయిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో టిజిఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, టిపిసిసి ప్రధాన కార్యదర్శి తోపాజి అనంత కిషన్, సిడిసి చైర్మన్ రామ్ రెడ్డి, జూలకంటి ఆంజనేయులు, ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభు, మండల పార్టీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# పీసీసీ చీఫ్ సమక్షంలోనే కాంగ్రెస్ వర్గాల ఘర్షణ

## శివ్వంపేటలో కొడకంచి వర్గం నవీన్ వర్గాల మధ్య తోపులాట, కాన్వాయ్ ఆపివేతపై ఉద్రిక్తత

**శివ్వంపేట ప్రజా జ్యోతి నవంబర్ 25:** టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ శివ్వంపేట పర్యటనకు రావడంతో స్థానిక కాంగ్రెస్‌లో నెలకొన్న వర్గ విభేదాలు బహిర్గతమయ్యాయి. కొంతకాలంగా అంతర్గతంగా రగులుతున్న విభేదాలు, గుసగుసలు,రాష్ట్ర అధ్యక్షుడు వచ్చిన వేళ ఒక్కసారిగా భగ్గుమన్నాయి.మంగళవారం శివ్వంపేట శ్రీ బగలాముఖీ శక్తిపీఠానికి దర్శనానికి వచ్చిన పీసీసీ చీఫ్ కాన్వాయ్ నర్సాపూర్ నుండి శివ్వంపేట రోడ్డులోకి చేరుకోగానే కొడకంచి వర్గం ఘన స్వాగత ఏర్పాట్లు చేసింది.అయితే కాన్వాయ్‌లో ఆవుల రాజిరెడ్డి ఉండడం వల్లే తమ వద్ద కాన్వాయ్ ఆగకుండా వెళ్లిపోయిందని కొడకంచి వర్గం అసంతృప్తి వ్యక్తం చేసింది.ఇదే విషయంపై వారు నవీన్ గుప్తా వర్గం వద్ద కూడా కాన్వాయ్ ఆపొద్దని చెప్పినట్లు ఆరోపిస్తుండగా, నవీన్ ఇంటి వద్ద మాత్రం నవీన్ వర్గం పీసీసీ చీఫ్ కాన్వాయ్‌ను ఆపి స్వాగతం పలికింది.దీనిపై కొడకంచి వర్గం అభ్యంతరం వ్యక్తం చేయడంతో ఇరువర్గాల మధ్య ఉద్రిక్తత పెరిగి తోపులాటకు దారి తీసింది.ఒకరిపై ఒకరు నినాదాలు చేస్తూ తోసుకోవడంతో రెండు వర్గాలను పోలీసులు మధ్యలో ప్రవేశించి నియంత్రించారు. పోలీసులు, స్థానిక నాయకుల సమక్షంలో పీసీసీ చీఫ్ కాన్వాయ్‌ను శక్తిపీఠం వరకు ముందుకు సాగించారు.శక్తిపీఠ దర్శనం అనంతరం పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ను మండల కాంగ్రెస్ నాయకుడు పులిమామిడి నవీన్ గుప్తా గజమాలతో సత్కరించారు.తిరుగు ప్రయాణంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొడకంచి సుదర్శన్ ఇంటిలో పీసీసీ చీఫ్ అల్పాహారం ఆరగించి,తేనేటి విందులో పాల్గొన్నారు

# సంగారెడ్డి నియోజ వర్గం లో 84 గ్రామ సర్పంచ్ ల ను కాంగ్రెస్ కండువా తో గెలిపించుకురండి

## ... సీఎం రేవంత్ రెడ్డి ని కలిపించి గ్రామాలకు నిధులు ఇప్పిస్తా

**...మనం అధికారం లో లేనప్పుడు , కష్ట కాలంలో ఎవరైతే కాంగ్రెస్ కండువా కప్పుకుని తిరిగారో, డబ్బులు లేకున్నా వారినే సర్పంచ్ అభ్యర్థి గా నిలబెట్టండి.. గెలిపించుకుని రండి**

**...ప్రభుత్వం వచ్చిన తర్వాత పార్టీ లోకి వచ్చిన వారిని సర్పంచ్ అభ్యర్థిగా ఎంపిక చేయకండి**

**...ఎస్సీ, బిసీ, ఎస్టీ రిజర్వేషన్ లు ఉన్న గ్రామాల్లో డబ్బులు లేని నిజమైన కార్యకర్తలు ఉంటే వారినే ఎంపిక చేయండి. ఆ గ్రామం లో ఉన్న కార్యకర్తలు, నాయకులు ఆర్థికంగా వారికి సహకరించి గెలిపించండి**

**సంగారెడ్డి , నవంబర్ 25, ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-**

.... సోనియా గాంధీ, రాహుల్ గాంధీ ,మల్లిఖార్జున ఖర్గే నాయకత్వం లో సీఎం రేవంత్ రెడ్డి అమలు చేస్తున్న పథకాలు , మహిళలకు ఉచిత బస్సు, ఐదువందల కే గ్యాస్, సన్న బియ్యం, ఇందిరమ్మ ఇళ్లు, రెండు లక్షల రుణ మాఫీ, వరికి రూ.500 బోనస్, రేషన్ కార్డులు, 200 యూనిట్ల ఉచిత కరెంట్ వంటి పథకాలు చెప్పి ప్రజలను ఓట్లు అడగండి

...కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి ఓటమి కి ప్రయత్నం చేసే కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు ఎంతటివారైనా వాళ్ళను నేను క్షమించను

.... ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పరిశ్రమల శాఖా మంత్రి శ్రీధర్ బాబు టీజిఐఐసి కార్పొరేషన్ చైర్ పర్సన్ నిర్మల సహకారం తో సంగారెడ్డి నియోజకవర్గం లో పరిశ్రమల స్థాపనకు ఏర్పాట్లు జరుగుతున్నాయి.

.... పరిశ్రమల స్థాపన కోసం రైతులు స్వచ్ఛందంగా ముందుకు వస్తేనే భూములు తీసుకుంటున్నాం

.... పరిశ్రమలు ప్రారంభమైతే ఈ ప్రాంత యువతకు ఉపాధి, ఉద్యోగాలు దొరుకుతాయి

... టీజిఐఐసి చైర్ పర్సన్ గా నిర్మల సంగారెడ్డి , పఠాన్ చెరు నియోజకవర్గాల్లో పరిశ్రమల స్థాపన కోసం పనులన్నీ దగ్గరుండి పర్యవేక్షిస్తుంది ?

...సంగారెడ్డి నియోజకవర్గ కాంగ్రెస్ కార్యకర్తలకు, నాయకులకు మళ్లీ చెబుతున్నా..

... రానున్న మూడేళ్ల తర్వాత వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యే గా నిర్మలనే పోటీ చేస్తది

.... రాహుల్ గాంధీ, ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, పిసిసి అధ్యక్షుడు మహేష్ గౌడ్ లు ముగ్గురు కలిసి చెప్పినా నిర్మల నే కాంగ్రెస్ క్యాండిడేట్ గా ఉంటది.

.... నేను పోటీ చేస్తానని అనుకోకండి

.... నిర్మల నే అనుసరించండి

...ఉమ్మడి రాష్ట్రం లో కాంగ్రెస్ గవర్నమెంట్ లో నేను ఎమ్మెల్యే గా ఉన్నప్పుడు సీఎం రాజశేఖర్ రెడ్డి, రోశయ్య, కిరణ్ కుమార్ రెడ్డి ముగ్గురు ముఖ్యమంత్రుల సహకారం తో ఒక ఐఐటి, సంగారెడ్డి- పఠాన్ చేరు ఫోర్ వే రోడ్ లైన్ , ఆకోలా నాందేడ్ రోడ్, సంగారెడ్డి కి మంజీరా నీళ్ళు, అగ్రికల్చర్ యూనివర్సిటీ తో పాటు ఎన్నో మౌలిక వసతుల కోసం అభివృద్ధి కార్యక్ర మాలు చేసిన చరిత్ర మనది

.... మొన్న ఎన్నికల్లో నన్ను ఓడగొట్టినా, సీఎం రేవంత్ రెడ్డి తో మాట్లాడి నిధులు తీసుకు వస్తూనే ఉన్నా కదా..

...ఈ విషయం కూడా నియోజకవర్గ ప్రజలకు చెప్పుకోండి

సంగారెడ్డి నియోజకవర్గ గ్రామ పంచాయతీ ల ఎన్నికల కమిటీ సభ్యులుగా చేర్యాల ఆంజనేయులు, నిర్మల, తోపాజి అనంత్ కిషన్, రామ్ రెడ్డి, తోగర్పల్లి ప్రభు, చిద్రుప్ప రఘు గౌడ్ లు ఉంటారు

... ఎన్నికల విషయం లో ఏ పనులున్న ఈ ఆరుగురిని సంప్రదించగలరు

.... నాలుగు మండలాల పార్టీ అధ్యక్షులు వాళ్ళ పరిధి లోని గ్రామాలను పర్యవేక్షిస్తారు.

# మీ డబ్బు మీ హక్కు

## క్లెయిమ్ చేసుకోని ఆర్థిక ఆస్తుల కోసం మూడు నెలల ప్రత్యేక కార్యక్రమం ... లీడ్ బ్యాంక్ మేనేజర్ నర్సింగ్ రావు

**సంగారెడ్డి , నవంబర్ 25 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-** కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖకు చెందిన ఆర్థిక సేవల విభాగం ఆదేశాల మేరకు దేశవ్యాప్తంగా క్లెయిమ్ చేసుకోని ఆర్థికపరమైన ఆస్తులను అసలైన యజమానులకు అందించేందుకు చేపట్టిన మీ డబ్బు, మీ హక్కు అనే మూడు నెలల ప్రత్యేక కార్యక్రమం జరుగుతోందని లీడ్ బ్యాంక్ మేనేజర్ నర్సింగ్ రావు తెలిపారు.

2025 అక్టోబర్ 4న గుజరాత్ రాష్ట్రం గాంధీనగర్‌లో గౌరవ కేంద్ర ఆర్థిక మంత్రి ఈ జాతీయ కార్యక్రమాన్ని ప్రారంభించారు. 2025 అక్టోబర్ 1 నుంచి డిసెంబర్ 31 వరకు దేశవ్యాప్తంగా ఈ కార్యక్రమం కొనసాగనుంది.

ఈ ప్రత్యేక కార్యక్రమం ద్వారా క్లెయిమ్ చేసుకోని బ్యాంకు డిపాజిట్లు, షేర్లు, డివిడెండ్లు, మ్యూచువల్ ఫండ్లు, బీమా పాలసీలు వంటి ఆర్థికపరమైన ఆస్తులను అసలైన యజమానులు తిరిగి పొందేందుకు ఒకే వేదికగా శిబిరాలు నిర్వహిస్తున్నారు. ఇందుకోసం ఎంసీఏ, ఆర్బీఐ, సెబీ, ఐఆర్డీఏఐ, పీఎఫ్ఆర్డీఏ వంటి జాతీయ నియంత్రణ సంస్థలు, అలాగే బ్యాంకులు, ఇన్సూరెన్స్ కంపెనీలు, మ్యూచువల్ ఫండ్ సంస్థలు కలిసి దేశవ్యాప్తంగా ఉమ్మడి శిబిరాలు నిర్వహిస్తున్నాయి.

తెలంగాణ రాష్ట్రంలో కూడా ఈ కార్యక్రమం ప్రారంభమై, దశలవారీగా అన్ని జిల్లాల్లో శిబిరాలు ఏర్పాటు చేస్తున్నారు. సంగారెడ్డి జిల్లా ఇంటిగ్రేటెడ్ కలెక్టరేట్ కాంప్లెక్స్ ఆడిటోరియంలో నవంబర్ 28, 2025న ఉదయం 10:00 గంటల నుండి సాయంత్రం 4:00 గంటల వరకు ఈ ప్రత్యేక శిబిరం నిర్వహించబడుతుంది.

ఈ శిబిరంలో అసలైన యజమానులు తమకు సంబంధించిన క్లెయిమ్ చేసుకోని ఆస్తుల వివరాలు స్పష్టంగా తెలుసుకొని, నేరుగా సంబంధిత సంస్థల ప్రతినిధులను కలుసుకొని క్లెయిమ్ ప్రక్రియను పూర్తి చేసుకోవచ్చు. అదేవిధంగా ఆన్‌లైన్ స్టాక్ బ్రోకర్ల ద్వారా కూడా క్లెయిమ్ ప్రక్రియను ప్రారంభించే అవకాశం ఉందని తెలిపారు.

ఈ శిబిరాన్ని అన్ని వర్గాల ప్రజలు వినియోగించుకొని, తమ నామమాత్రంగా మిగిలిన ఆర్థికపరమైన ఆస్తులను తిరిగి పొందాలని లీడ్ బ్యాంక్ మేనేజర్ నర్సింగ్ రావు కోరారు.

బ్యాంకుల్లో 10 సంవత్సరాలకు పైగా క్లెయిమ్ చేయని డిపాజిట్ల వివరాలు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నిర్వహిస్తున్న ఉద్గమ్ వెబ్‌సైట్ ద్వారా తెలుసుకోవచ్చని మేనేజర్ తెలిపారు. (https://udgam.rbi.org.in)

# కోటి మంది మహిళలకు కోటీశ్వరులు చెయ్యడమే కాంగ్రెస్ లక్ష్యం

**నారాయణఖేడ్ నవంబర్ 25 (ప్రజా జ్యోతి)**



సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ మండల పరిధిలోని తుర్కపల్లి గ్రామంలో మంగళవారం మహిళల ఉన్నతి తెలంగాణ ప్రగతి దేయంగా ఇందిరా మహిళా శక్తి పథకం కింద తెలంగాణ మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ...కోటి మంది మహిళలకు కోటీశ్వరులు చెయ్యడమే కాంగ్రెస్ లక్ష్యంతో స్వయం ఉపాధితో పెద్ద పిటా వేస్తామని తెలిపారు. తెలంగాణలో కోటి మంది మహిళలకు కోటి చీరలను పంపిణీ చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. 19( ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా) ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారన్నారు.

ఈ చీరలు రాజన్న సిరిసిల్ల కరీంనగర్ హనుమకొండ జిల్లాలోని చేనేత కార్మిక సంఘాల ఇందిరా మహిళ శక్తి చొరవ కింద తయారు చేస్తున్నాయని, స్థానిక చేనేత పరిశ్రమ ఉపాధి కల్పిస్తున్నాయని, 18 ఏళ్ల నిండిన ప్రతి మహిళ (రేషన్ కార్డుతో సంబంధం లేకుండా) ఆధార్ కార్డు ప్రణాళికంగా పంపిణీ చేస్తున్నారన్నారు. మహిళా సంఘాల సభ్యుల అధిక ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు.

రూ 500 కి గ్యాస్ సిలిండర్ పథకమందించడం జీరో వడ్డీ రుణాలు పంపిణీ చేయడం మహిళా సంఘాలకు పెట్రోల్ బంకులు సోలార్ పవర్ ప్లాంట్ లు కేటాయించడం ఇందిరా మహిళా శక్తి సమైక్య పేరుతో మహిళా సంఘాలకు బస్సులు కొనుగోలు ఆర్థిక సహాయం అందించడం కోటి మంది మహిళలకు కోటీశ్వరులను చేయాలని లక్ష్యంతో స్వయం ఉపాధితో పాటు వ్యాపారంగంలో మహిళలకు సహకారం అందించడం జరుగుతుందని అన్నారు.

ఇల్లు లేని నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ పథకం ద్వారా అర్హులైన బహు పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయడం జరిగిందని అన్నారు

ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, తుర్కపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు మహిళా సంఘాల సభ్యులు, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం తోనే మహిళల అభివృద్ధి

## 41 మంది మహిళలకు కళ్యాణలక్ష్మి చెక్కులను అందజేసిన నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి



పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతి పెద్ద శంకరంపేటలోని రైతు వేదికలో 41 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను అందించడంతోపాటు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో. పాత గ్రామపంచాయతీ ఆవరణలో. పాత బస్టాండ్ ఆవరణలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.. మహిళలకు ఆర్థికంగా ఎదగడానికి కాంగ్రెస్ ప్రభుత్వం వడ్డీ లేని రుణాలను అందించిందని వివరించారు.. స్త్రీ నిధి ద్వారా.. మహిళా సంఘాలకు ప్రత్యేకంగా బ్యాంకులు రుణాలను అందజేయడం జరుగుతుందని మహిళలు ఈ రుణాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని సూచించారు.. ఇందిరమ్మ మహిళ పథకం ద్వారా మహిళలందరికీ ఇందిరమ్మ చీరలను సరఫరా చేయడం జరిగిందన్నారు.. అర్హులైన మహిళలందరికీ ఇందిరమ్మ గృహాలను మంజూరు చేస్తామని.. బిల్లులు కూడా ప్రభుత్వం తొందరగానే మంజూరు చేస్తుందని ఆయన పేర్కొన్నారు.. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి పకడ్బందీ ప్రణాళికతో ముందుకు సాగుతుందని పేర్కొన్నారు.. పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులకే తమ ఓటు వేసి గెలిపించాలని.. తద్వారా అన్ని రకాలుగా పంచాయతీలు అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు.. బి ఆర్ ఎస్ నాయకుల మాటలను ఎన్నికల సమయంలో ప్రజలు ఎవ్వరు కూడా నమ్మవద్దని పేర్కొన్నారు.. ఈ కార్యక్రమంలో పేట తాసిల్దార్ శ్రీనివాస్ ఎంపీడీవో షాకిర్ అలీ. నారాయణఖేడ్ డివిజన్ నాయకులు వినోద్ పాటిల్. మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు రాయిని మధు. నారా గౌడ్. మురళి పంతులు .ఆర్ ఎన్ సంతోష్ కుమార్.రాజేందర్ గౌడ్. మాజీ ఎంపీపీ రాజు.పున్నయ్య లక్ష్మణ్.. అధిక సంఖ్యలో ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు..

## మెదక్ ఎమ్మెల్యే ఆధ్వర్యంలో అభివృద్ధి పనులు.. పేటలోని నాలుగవ వార్డ్ సిసి రోడ్ ప్రారంభోత్సవం,,,

రామాయంపేట 25 నవంబర్,, మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావ్ ఆధ్వర్యంలో అభివృద్ధి పథంలో రామాయంపేట ముందుకు వెళుతున్నదని టీపీసీసీ కార్యదర్శి చౌదరి సుప్రభాత్రావు మాది నాలుగో వార్డ్ కౌన్సిలర్ గజవాడ నాగరాజు బ్లాక్ కాంగ్రెస్ నాయకుడు వై రమేష్ రెడ్డి సంయుక్తంగా పేర్కొన్నారు మంగళవారం రామాయంపేట పట్టణంలోని బీసీ కాలనీ నాలుగో వార్డ్ సిసి రోడ్ ఐదు లక్షల బడ్జెట్ తో నిర్మాణానికి ప్రారంభోత్సవం చేస్తూ రామాయంపేటకు హామీ ఇచ్చిన అభివృద్ధి పనులకే కాకుండా అనేకమైన కొత్తగా అభివృద్ధి పనులను ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు మంజూరు చేయించడం జరుగుతుందన్నారు ఇందులో భాగంగానే రామాయంపేటకు 250 కోట్ల ఇంటిగ్రేటెడ్ పాఠశాల మంజూరు చేయడం జరిగిందన్నారు అతి త్వరలో కోమటిపల్లి వద్ద ఎస్టి గిరిజన కళాశాల కూడా రాబోతున్నదని ఆయన తెలిపారు కోట్ల రూపాయలతో రామాయంపేట పట్టణంలోని 12 వార్డుల్లో సిసి రోడ్ల నిర్మాణం కొనసాగుతుందని అన్నారు అద్భుతంగా అభివృద్ధి జరుగుతుంటే అపవాదులు అడ్డంకులు చేసేవారిని సహించబోమని తెలిపారు ఈ కార్యక్రమంలో సుందర్ సింగ్ విప్లవ కుమార్ అనిల్ చింతల స్వామి సున్కోజి దామోదర్ చింతల యాదగిరి ఎని సెట్ అశోక్ జీడిపల్లి సత్యనారాయణ అల్లాడి వెంకటేశం తదితరులు పాల్గొన్నారు





## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే చింత ప్రభాకర్

### హర్షం వ్యక్తం చేసిన ఎర్రోళ్ల రవి

కొండాపూర్ ప్రజా జ్యోతి

మండల పరిధిలోని తొగర్ పల్లి గ్రామానికి సంబంధించిన ముగ్గరికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు మంగళవారం ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేయడం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు లబ్ధిదారులు జరిగింది.గోపులారం సంతోష 23000 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు లబ్ధిదారులు/-బొడ్డు క్రాంతి 13,500 /-కుమ్మరిగొల్ల మధు 21 500/- రూపాయల చెక్కులు అందజేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో తోగర్ పల్లిగర్ పల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు ఎర్రోళ్ల రవి పాల్గొన్నారు. లబ్ధిదారులకు పూర్తి నయాదో చెక్కు రూపాయలు 58000 లబ్ధిదారులకు పూర్తి నయాదో చెక్కు రూపాయలు.

## సంగీతంతో విద్యార్థులకు ఎంతో ప్రయోజనం.

### జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సత్తయ్య



**అల్లాదుర్గం నవంబర్ 25 (ప్రజాజ్యోతి)**

అల్లాదుర్గం.. సంగీతం వినడం, పాడడం వల్ల ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సత్తయ్య అన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం హిందుస్తానీ క్లాసికల్ న్యూస్ వేణు గానం ద్వారా ఆలపించి విద్యార్థులకు సంగీతంపై మెలుకువలు నేర్పించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంగీతం వినోద సాధనమే కాకుండా చాలా లోతైన సామాజిక ప్రభావాన్ని చూపుతుందని తెలిపారు. సంగీతం వినడం వల్ల మానసిక ప్రశాంతత, శరీరక ఆరోగ్యం పై ప్రభావం చూపుతుందని దీని ద్వారా విద్యార్థులకు నాణ్యమైన విద్య పొందేందుకు ప్రయోజనం ఉంటుందన్నారు. ఇది ఒత్తిడిని తగ్గించడమే కాకుండా డిప్రెషన్ నుండి ఉపశమనం పొందడంలో కూడా సహాయపడుతుందని, మానసిక స్థితిని మెరుగుపరిచి, అలసట తగ్గిస్తుందని పేర్కొన్నారు సంగీతంలో అనేక రకాలు ఉన్న వయసుతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరు సంగీతాన్ని వినడానికి ఇష్టపడతారని, విద్యార్థులు సంగీతం పట్ల అభిరుచిని ఏర్పరచుకొని మెరుగైన ఫలితాలు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు శ్యామ్ రావు, నరసింహారెడ్డి, శివ కుమార్, తో పాటు విద్యార్థులు తదితరులున్నారు.

# విద్యార్థుల సంక్షేమం మా ప్రాధాన్యం-ప్రభుత్వ హాస్టల్స్ అభివృద్ధికి కార్పొరేట్ సంస్థలు ముందుకు రావాలి కలెక్టర్ పి. ప్రావీణ్య

## విద్యార్థుల ఉత్తీర్ణత శాతం పెరగాలి నాణ్యమైన వసతులపై కలెక్టర్ దృష్టి.




**సంగారెడ్డి నవంబర్ 25 ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-** జిల్లాలోని బీసీ విద్యార్థుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వ హాస్టల్స్‌ను మరింత మెరుగుపర్చడంలో కార్పొరేట్ సంస్థలు భాగస్వామ్యం కావాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. సంగారెడ్డిలోని బీసీ అభివృద్ధి కార్యాలయం ఆధ్వర్యంలో సంగారెడ్డి బీసీ బాలుర వసతి గృహంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంగళవారం సంగారెడ్డి పట్టణం లోని బాలురవసతిగృహం విద్యార్థులకు , హాస్టల్ గడ్డ బీసీ బాలికల వసతి గృహం విద్యార్థులకు కిర్బీ సంస్థ, సి.ఎస్.ఆర్. నిధుల ద్వారా స్టెయిన్లెస్ స్టీల్ ప్లేట్లు, గ్లాసులు, స్కూల్ బ్యాగులు, ట్రంక్ బాక్సులను, జిల్లా కలెక్టర్ పి . ప్రావీణ్య ,అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ తో కలిసి విద్యార్థులకు అందజేశారు.

జిల్లా లోని 34 బిసి హాస్టల్ విద్యార్థులకు కిర్బీ సంస్థ సిఎస్ఆర్ నిధులు 29.89 లక్షల రూ. ద్వారా అందించిన స్టెయిన్లెస్ స్టీల్ ప్లేట్లు (3102), గ్లాసులు (3102), స్కూల్ బ్యాగులు (1681), ట్రంక్ బాక్సులు (1681) వంటి వస్తువులను జిల్లా కలెక్టర్ విద్యార్థులకు పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ .. వసతి గృహాల విద్యార్థుల కోసం నాణ్యమైన వసతులు కల్పించడం ప్రభుత్వ బాధ్యత. అయితే సమాజం, సంస్థలు బాధ్యతగా ముందుకు వస్తే విద్యార్థుల భవిష్యత్తు మరింత బలోపేతం అవుతుంది అని తెలిపారు. విద్యార్థులు మంచి మార్కులతో ఉత్తీర్ణంలో కావడం కోసమే కార్పొరేట్ సంస్థల సహకారంతో ఉపకరణాలు పంపిణీ చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. సంక్షేమ వసతి గృహాల విద్యార్థులు శాత శాతం ఉత్తీర్ణమి సాధించాలని, మంచి మార్కులు విద్యార్థులు సాధిస్తే మరోసారి వచ్చే విద్యార్థులకు ఘనంగా సన్మానించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ ప్రావిణ్య ప్రసంగం విద్యార్థుల్లో ఉత్తేజం నింపింది.

అనంతరం హాస్టల్ విద్యార్థులతో కలిసి ,వారి మధ్య కూర్చొని వాళ్లతో పాటు అల్పాహారం తీసుకున్నారు. వారి వసతి, భోజన ఏర్పాట్లు ఎలా ఉన్నాయో ప్రత్యక్షంగా విద్యార్థిలను అడిగి తెలుసుకున్నారు .

ఈ సందర్భముగా బి సి సంక్షేమాధికారి జగదీశ్ మాట్లాడుతూ ... సంక్షేమ వసతి గృహం విద్యార్థులకు కిర్బీ సంస్థ ద్వారా సిఎస్ఆర్ నిధులతో పంపిణీ చేసిన ఉపకరణాలు , విద్యా సౌకర్యాలకు ఎంతో మేలు చేస్తాయని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలు, హాస్టల్స్ అభివృద్ధిలో భాగంగా ముందుకు వచ్చిన కిర్బీ సంస్థకు అధికారులు కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమాల్లో కిర్బీ సంస్థ వైస్ ప్రెసిడెంట్ రాజ మహేంద్ర , హెచ్ ఆర్ నాగరాజు , వార్డెన్ గౌసుద్దీన్, సంబంధిత శాఖల అధికారులు , ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు .

# బ్రాహ్మణుల పై అనుచిత వాఖ్యలు సరికాదు

## మెదక్ జిల్లా బ్రాహ్మణ సంఘ అధ్యక్షుడు శలాక రాజేశ్వర్ శర్మ...




పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతి

బ్రాహ్మణుల మనోభావాలు దెబ్బతీసేలా మాట్లాడిన వారిపైన పాట రూపం లో గానం చేసిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర బ్రాహ్మణ సంఘం పిలుపు మేరకు మెదక్ జిల్లా బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు శ్రీ. శలాక. రాజేశ్వర్ శర్మ రాష్ట్ర బ్రాహ్మణ సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ వైద్య. ప్రభాకర్ శర్మ అన్నారు. మంగళ వారం వారు మాట్లాడుతూ .... డప్పు చంద్రం సంస్మరణ సభలో అసందర్భంగా జీడి.సారయ్య బృందం బ్రాహ్మణ సమాజాన్ని అవమాన పరిచేలా ఆహార్యం, ఆహారం గురించి , బ్రాహ్మణులు ప్రాణానికి ప్రాణం లా చూసుకుని ధరించే యజ్ఞోపవీతం, (జంధ్యం) ను అవహేళన చేస్తూ, సనాతన ధర్మాన్ని అవమానిస్తూ పాట పాడిన వారీపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని యుట్యూబ్ లో అప్లోడ చేసిన ఈ పాటను వెంటనే తొలగించడం తో బాటు బాధ్యుల ను కటినంగా శిక్షించాలని కొరుతూ ఈ రోజు మెదక్ జిల్లా శ్రీనివాస్ రావు గారిని. కలిసి పిర్యాదు చేయడం అయ్యింది... ఈ కార్యక్రమం లో రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీ. గుడి. చంద్ర శేఖర్. శ్రీ. దేశాయ్ పేట. లింగమూర్తి శర్మ. నాగరాజు శర్మ .వైద్య. శ్రీనివాస్ శర్మ, శ్రీ. వాస్తు. రామచంద్రం. వేదపండితులు శ్రీ. గుడి. శ్రీనాథ్ మరియు జిల్లా నలుమూలల నుండి బ్రాహ్మణోత్తములు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ తరపున సర్పంచ్ రేసులో చింత స్వామి,,



**శివ్వంపేట ప్రజాజ్యోతి నవంబర్ 25:** శివ్వంపేట మండల ప్రజలకు, నియోజకవర్గ ప్రజలకు తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటి నుండి తన వంతు సేవలను అందిస్తుంటానని చింత స్వామి పేర్కొన్నారు.ఇప్పటి వరకు అధికారంలో ఉన్న మండల ప్రజాప్రతినిధుల ఆశీర్వాదాలు, మద్దతు తనకు లభించాయని తెలిపారు.గ్రామపంచాయతీ సర్పంచ్ పదవికి బీఆర్ఎస్ పార్టీ తరపున పోటీ చేయాలని నిర్ణయించుకున్నట్లు చింత స్వామి తెలిపారు.నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి సహకారం,నాయకుల అండదండలతో తప్పకుండా విజయం సాధిస్తాననే నమ్మకాన్ని ఆయన వ్యక్తం చేశారు.గత 10 సంవత్సరాలుగా కేసీఆర్ నాయకత్వంలో అమలు చేసిన సంక్షేమ పథకాలు,అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించి,అదే బాటలో ముందుకు సాగాలనే సంకల్పంతో ఎన్నికల రంగంలోకి దిగుతున్నానని చింత స్వామి తెలిపారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులే విజయం సాధిస్తారన్న విశ్వాసాన్ని వ్యక్తం చేశారు.తాను నామినేషన్ వేయగానే నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి,మాజీ ఎంపీపీ హరికృష్ణ,మాజీ జెడ్పీటిసి సభ్యులు మహేష్ గుప్తా,జడ్పీ మాజీ కోఆప్షన్ మెంబర్ మన్సూర్,జిల్లా గ్రంథాల సంస్థ మాజీ చైర్మన్ చంద్ర గౌడ్,ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ గొర్రె వెంకటరెడ్డి,అలాగే అన్ని గ్రామాల మాజీ సర్పంచులు, ఎంపిటిసీలు హాజరవుతారని ఆశాభావం వ్యక్తం చేశారు.నిరుపేదలకు సహాయం అందించడం బీఆర్ఎస్ పార్టీ ధ్యేయమని, అదే మార్గంలో తాను కూడా సేవలను అందిస్తానని చింత స్వామి అన్నారు. పిల్లుట్ల గ్రామపంచాయతీ ప్రజలను తన బంధువుల్లా భావిస్తున్నానని చెప్పారు. మాజీ సర్పంచ్ అంశాన్పల్లి సులోచన నరసింహారెడ్డి కూడా తనకు పూర్తి సహకారం అందిస్తారని వెల్లడించారు.

## స్నేహపూర్వకంగా కొండముచ్చు

**నర్సాపూర్ (ప్రజాజ్యోతి)** వానరాలు మనుషులపై దాడి చేసి, వాటి మూలంగా గాయపడిన ఘటనలు ఎన్నో చూసుంటాం. కానీ మనుషులతో స్నేహ పూర్వకంగా నడుచుకునే కొండముచ్చుని ఎప్పుడు చూసి ఉండరు. నర్సాపూర్ పట్టణంలో గత కొన్ని నెలలుగా కొండముచ్చు సంచరిస్తూ పట్టణ వాసులతో స్నేహ భావాన్ని ఏర్పరచుకొని వ్యాపారస్తులతో చనువుగా ఉండసాగింది. యజమాని ప్రమేయం లేకుండా ఏ వస్తువులు తాకదు ఈ కొండముచ్చు. అదే పైన చూస్తున్న ఈ దృశ్యం. నర్సాపూర్ ప్రధాన కూడలి వద్ద పళ్ళు అమ్ముకునే వ్యాపారి వద్ద కొండముచ్చు కాస్త చిరుసందడి చేసి తన వైపు దృష్టిని ఆకట్టుకునేలా చేసింది. అటుగా వెళ్లే వారు కొండముచ్చును చూసి కాసేపు ఆనందించారు.ఎవరికి ఎటువంటి హాని చేయకుండా అందరితో కలిసి ముచ్చటిస్తుంది. ప్రతికూలంగా పండ్ల వ్యాపారి తినేందుకు రెండు అరటి పండ్లు అందించాడు. ఇలాంటివి చూసినప్పుడే స్నేహానికి జాతి అడ్డు కాదు అని ముఖ్య ఉదాహరణ.



# రావుస్ స్కూల్ బస్ లో మంటలు రావడం బస్ మెయింటైన్ చేయడంలో యాజమాన్య నిర్లక్ష్యమే కారణం

### నిర్లక్ష్యానికి కారణం అయిన యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలి

### జహీరాబాద్ లో అన్ని స్కూల్స్ బస్సులపై సమగ్ర విచారణ జరపాలి

### ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలి, ప్రమాదం నుండి కాపాడిన డ్రైవర్ కు అభినందనలు, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.మహిపాల్

### సీఐటీయూ ఆధ్వర్యంలో ఎంవీఐ కి వినతి



**జహీరాబాద్, నవంబర్ 25( ప్రజా జ్యోతి న్యూస్ )** పట్టణంలో సోమవారం సాయంత్రం రావు స్కూల్ కు సంబంధించిన బస్సులో మంటలు రావడానికి బస్సు మెయింటైన్ చేయడంలో యాజమాన్యం నిర్లక్ష్యమే కారణ మని యాజమాన్యం పై చర్యలు తీసుకో వాలని, ఇలాంటి ఘటనలు జరగకుండా చర్యలు తీసుకునేందుకుమొత్తం జహీరాబాద్ లో ఉన్న ప్రతి బస్సు పై సమగ్ర విచారణ జరిపి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ మహిపాల్ డిమాండ్ చేశారు. ఈ సమస్యపై ఈరోజు సిఐటియు ఆధ్వర్యంలో ఎంవీఐ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి మహిపాల్ మాట్లాడుతూ రోజు వందలాది వేలాది మంది విద్యార్థిని విద్యార్థులు స్కూళ్లకు వెళ్లే బస్సులపై కూడా యాజమాన్యాలకు శ్రద్ధ లేకుండా ఉండటం సరైనది కాదని శ్రద్ధ వహించకుండా నిర్లక్ష్యం చేయడం మూలంగానే రావుస్ స్కూలు బస్సులో మంటలు రావడం జరిగిందని మంటలు చెలరేగాయని దీనికి పూర్తి యాజ మాన్యానిదే, నిర్లక్ష్యానికి కారణమైన యాజ మాన్యంపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పట్టణంలోని అన్ని బస్సుల విషయం లో కూడా ప్రభుత్వం తగు చర్యలు తీసుకో వాలని సమగ్ర విచారణ చేయాలని అన్ని బస్సులను చెకప్ చేయాలని ఇలాంటి ప్రమాదాలు పునవృతము కాకుండా చర్యలు తీసుకోవాలని, డ్రైవర్ అప్రమత్తం కావడంతో ప్రమాదం నుంచి విద్యార్థులు బయటపడ్డారని లేకుంటే డ్రైవర్ తో సహా విద్యార్థిని విద్యార్థు లకు ప్రమాదం జరిగేదని యాజమాన్యం మెయింటైన్ చేయడంలో నిర్లక్ష్యం వహించ కూడదని ఇప్పటికైనా తగు చర్యలు తీసుకో వాలని డిమాండ్ చేశారు. నిన్నటి బస్సు ప్రమాదం నుండి విద్యార్థిని విద్యార్థులను ప్రమాదం జరగకుండా కాపాడిన డ్రైవర్ కు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు నరేష్ మహేశ్వర్ ధనరాజ్ కిరణ్ పులేందర్ శ్రీకాంత్ నారాయణ కోటి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# డంపింగ్ యార్డ్లలో చెత్తాచెదారాన్ని వేసేలా చర్యలు తీసుకోండి

### కలెక్టర్ కు వినతిపత్రం

**అల్లాదుర్గం నవంబర్ 25 (ప్రజాజ్యోతి)** మండలంలోని ఆయా గ్రామాలలో డంపింగ్ యార్డ్లకు చెత్తాచెదరాన్ని తరలించడం లేదని మంగళవారం అల్లాదుర్గం అసెంబ్లీ సాధన సమితి అధ్యక్షులు బ్రహ్మం కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అల్లాదుర్గం మండలంలో చెత్త ప్రాసెసింగ్ చేయడం లేదని ఇష్టానుసారంగా చెత్తను పారవేస్తున్నారని, డంపింగ్ యార్డులు, పంచాయతీలకు ట్రాక్టర్లు ఉన్న చెత్తాచెదారం, మురికి ప్రాసెసింగ్ చేయ కుండా సంబంధిత అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపించారు. మండలంలోని నడుమి తాండ, అల్లాదుర్గం, ముస్లాపూర్, గడి పెద్దాపూర్ సీతానగర్ తో పాటు పలు గ్రామాలలో చెత్తాచెదారాన్ని డంపింగ్ యార్డులలో వేయడం లేదని, ప్రాసెసింగ్ ఏమాత్రం చేయడం లేదని పేర్కొన్నారు,



స్వచ్ఛ భారత్ మిషన్ కింద తెలంగాణ ప్రభుత్వం కోట్లాది రూపాయలతో ఎంతో ప్రతిష్టాత్మకంగా డంపింగ్ యార్డ్ లను నిర్మించి చెత్త రహిత గ్రామాలుగా తీర్చిదిద్ది, ప్రజా పరిశుభ్రత ప్రోత్సహించడం, కాలుష్యం, అపరిశుభ్రత లేని రాష్ట్రంగా తీర్చిదిద్దాలని సంకల్పంతో ఈ కార్యక్రమం చేపట్టిన ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపంతో ఈ కార్యక్రమం నీరు గారుతోందని ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి డంపింగ్ యార్డులు ఉపయోగం లోకి తేవాలని వినతిపత్రంలో కోరారు.



## పిసిసి అధ్యక్షుడు మహేష్ గౌడ్‌కు శివ్వంపేటలో ఘన స్వాగతం

**మహేష్ గౌడ్‌ను సన్మానించిన సంతోష్ కుమార్ గుప్తా**

**శివ్వంపేట అభివృద్ధికి సహకారం అందించాలని విజ్ఞప్తి**

శివ్వంపేట ప్రజాజ్యోతి నవంబర్ 25: పిసిసి అధ్యక్షులు మహేష్ గౌడ్ శివ్వంపేట కేంద్రంలో నిర్మితమైన శ్రీ భగలాముఖి దేవాలయంలో నూతనంగా నిర్మించిన యాగశాల ప్రారంభోత్సవానికి హాజరు కావడం జరిగింది,ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు స్థానిక యువకుడు సంతోష్ కుమార్ గుప్తా పిసిసి అధ్యక్షులు మహేష్ గౌడ్ ను మర్యాదపూర్వకంగా కలిసి సన్మానం చేశారు.ఈ సందర్భంగా సంతోష్ కుమార్ గుప్తా మాట్లాడుతూ,,తాను పుట్టి పెరిగిన శివ్వంపేట అభివృద్ధికి సహకరించాలని మహేష్ కుమార్ గౌడ్ ను కోరారు.ఈ ప్రాంతంలోని రహదారులు,విద్యా సదుపాయాలు,త్రాగునీటి వసతి వంటి ప్రజాసంబంధ సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వం నుంచి తగిన నిధులు మంజూరు చేయాలని కూడా ఆయన విజ్ఞప్తి చేశారు. సానుకూలంగా స్పందించిన పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ సమస్యలను గమనించి,పరిష్కారానికి ప్రయత్నిస్తానని హామీ ఇచ్చినట్లు సమాచారం.

# వ్యసనాలు కాదు విలువలు నేర్చుకోండి- సమాజానికి ఆదర్శంగా నిలవండి

## మత్తు అలవాట్లను జయించండి,మంచి విలువలతో ఎదగండి

## యువతను సరైన దిశలో నడిపించేది తల్లిదండ్రులే

## యువతకు డిఎస్పి నరేందర్ గౌడ్ కీలక సందేశం



తూప్రాన్ ప్రజా జ్యోతి నవంబర్ 25

యువత భవిష్యత్‌కు మత్తు పదార్థాలు పెద్ద ముప్పు అవుతున్న నేపథ్యంలో, యువత జీవితాన్ని దెబ్బతీసే అలవాట్లకు దూరంగా ఉండాలని డీఎస్పీ నరేందర్ గౌడ్ పిలుపునిచ్చారు. ఇందులో భాగంగా ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ విద్య, క్రీడలు, సామాజిక సేవ వంటి సానుకూల దారుల్లో ముందుకు సాగితేనే మంచి భవిష్యత్ నిర్మాణం సాధ్యమని తెలిపారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, సమాజం కలిసి యువతకు మార్గదర్శకత్వం చూపాలని విజ్ఞప్తి చేశారు.

జూదం, నేరాలు, అనైతిక కార్యకలాపాలను ప్రోత్సహించే సోషల్ మీడియా ప్లాట్‌ఫార్ముల నుంచి యువత దూరంగా ఉండాలని హెచ్చరిక. యువకుల భవిష్యత్ చెడగొట్టే ఇటువంటి ఆకర్షణలకు లోనవ్వకుండా, చట్టపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు.సమాజ అభివృద్ధికి పునాది యువతని, దేశం ముందుకు సాగాలంటే యువత శక్తి, ప్రతిభ, క్రమశిక్షణ కీలకం, కానీ నేటి కాలంలో యువత చెడు వ్యసనాలకు ఆకర్షితులు అవుతున్న పరిస్థితి ఆందోళన కలిగిస్తోంది. స్మోకింగ్, డ్రగ్స్, ఆల్కహాల్, ఆన్‌లైన్ గేమింగ్ వ్యసనం వంటి వాటి ప్రభావం వ్యక్తిగత జీవితం మాత్రమే కాదు కుటుంబాల భవిష్యత్తుకీ ప్రమాదకరం అన్నారు.వ్యసనాలపై అవగాహన కుటుంబం నుంచే మొదలు చేయాలన్నారు.

పిల్లల ప్రవర్తనలో మార్పులు గమనించినప్పుడల్లా తల్లిదండ్రులు తమ పిల్లలతో మాట్లాడి అర్థం చేసుకోవాలని, స్నేహితులతో కలిసి బయటకు వెళ్లే సమయం, డబ్బు ఖర్చు వంటి అంశాలను ప్రేమతో పర్యవేక్షించాలని,పిల్లలు ఒత్తిడిలో పడకుండా, తమ సమస్యలను పంచుకునేలా వాతావరణం కల్పించాలన్నారు.యువత వ్యసనాల నుండి దూరంగా ఉండటం, క్రమశిక్షణ పాటించడం, సమాజానికి ఉపయోగపడే దిశగా నడుచుకోవడం ప్రతి యువకుడి బాధ్యత అన్నారు.

**మైనర్‌లకు వాహనాలు ఇవ్వకూడదు.**

మైనర్‌లకు వాహనాలు ఇవ్వకూడదని, ఇది చట్టపరంగానూ నేరమే అన్నారు.ఇటీవల కాలంలో మోటార్‌సైకిళ్ల వేగ ప్రదర్శన, హెల్మెట్ లేకుండా డ్రైవింగ్, ర్యాష్ రైడింగ్ వల్ల అనేక ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని, వీటిలో చాలా వరకు మైనర్ పిల్లలు నడిపే వాహనాలే కారణం అన్నారు.

వాహనం నడపాల్సిన వయస్సు వచ్చాక కూడా హెల్మెట్, డ్రైవింగ్ నిబంధనలు తప్పనిసరిగా పాటించేలా చూసుకోవాలన్నారు.

ట్రాఫిక్ నియమాలపై పిల్లలకు అవగాహన కల్పించడంలో తల్లిదండ్రుల బాధ్యత. తప్పనిసరిగా ఉంటుందన్నారు.

పైన పేర్కొన్న అంశాలపై ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా ఉండాలని డిఎస్పి ఆదేశించారు.

# జాతీయస్థాయిలో జరిగిన సైన్స్ ఫెయిర్ రాష్ట్రీయ బాల వైజ్ఞానిక ప్రదర్శని ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు జిల్లా కలెక్టర్ మరియు విద్యాశాఖ అధికారి అభినందనలు

**సంగారెడ్డి, నవంబర్ 25, ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-**

52వ రాష్ట్రీయ బాల వైజ్ఞానిక ప్రదర్శన నవంబర్ 18వ తేదీ నుండి 23వ తేదీ వరకు మధ్యప్రదేశ్ రాష్ట్రంలో భూపాల్ లోని ప్రాంగణంలో జరిగింది. ఈ బాల వైజ్ఞానిక ప్రదర్శనకు మన సంగారెడ్డి జిల్లా నుండి ఏకైక ప్రాజెక్టు ఎన్నికైన విషయం అందరికీ తెలిసిందే. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇస్నాపూర్ విద్యార్థులు అంకిత్ కుమార్ మరియు శాంసన్ రూపొందించిన స్మార్ట్ లైఫ్ సేవర్ స్టిక్ ఫర్ ఫార్మర్స్ అనే ప్రాజెక్టును జాతీయస్థాయిలో ప్రదర్శించి ఈరోజు జాతీయస్థాయిలో కూడా ఉత్తమ ప్రతిభ కనబరిచి ప్రత్యేక బహుమతిని గెలుచుకోవడం జరిగింది. అదేవిధంగా వారు తయారు చేసిన ప్రాజెక్టు రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది అని



గమనించిన నిర్వాహకులు ఈ ప్రాజెక్టుకి పేటెంట్ హక్కుల కోసం కావలసిన పత్రాలు అన్నింటిని సిద్ధం చేసి సంబంధిత అధికారులకు అందించి పేటెంట్ వచ్చే విధంగా ప్రయత్నిస్తామని కూడా తెలియజేయడం జరిగింది. ఈ విధంగా జాతీయస్థాయి లో విశేష ప్రతిభ కనబరిచిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇస్నాపూర్ విద్యార్థులు అంకిత్ కుమార్ మరియు శాంసన్ లను, వారి గైడ్ టీచర్ భాస్కర్ దేశ్మి, జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, అడిషనల్ కలెక్టర్ చంద్రశేఖర్ , జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు ,%జమీ% వెంకటేశం, బాలయ్య , జిల్లా సైన్స్ అధికారి సిద్ధారెడ్డి డిసిఇబి సెక్రెటరీ లింబాజీ , సునీత కన్నా మరియు ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ వెంకటస్వామి అభినందించడం జరిగింది.